యాసంగి కొసెల్లేదెట్ల?

నాలుగు బోర్లు వేసినా..!

.. ఇక్కడ ఎండిన పొలాన్ని చూపిస్తున్న రైతు నరాల కనకయ్య. గాగిరెడ్డిపల్లికి చెందిన ఇతడికి ఈ గ్రామ శివారులో నాలుగెకరాల భూమి ఉంది. యాసంగికి నీటి కష్టం ఉంటుందని తెలిసి ఎకరం వదిలేసి మూడెకరాల్లో వరి సాగు చేశాడు. ఫిబ్రవరి నుంచే ఎండలు దంచి కొట్టడంతో అప్పటి వరకు బావిలో కొద్దిపాటిగా ఉన్న నీళ్లు ఒక్కసారిగా అడుగంటాయి. రూ.30 వేలు పెట్టి పూడిక తీయించాడు. అయినా, బావి ఎత్తిపోయింది. 20 రోజుల కింద రూ.1.28 లక్షలు పెట్టి 500 అడుగులకు పైగా బోరు వేయించాడు. కానీ, ఒక్క బొట్టు కూడా రాలేదు. పోయిన యాసంగిలో రూ.2 లక్షలకు పైగా వెచ్చించి తవ్విన బోర్లు కూడా ఎండి పోయాయి. పూడిక తీసినా, కొత్త బోరు తవ్వించినా మూడెకరాల్లో వేసిన వరిని రక్షించుకోలేక పోతున్నానని కనకయ్య వాపోయాడు. కనకయ్య పక్క రైతు చెన్నవేని సమ్మయ్య పరిస్థితి కూడా ఇలాగే ఉంది. బావి అడుగంటడంతో రెండు బోర్లు తవ్వించాడు. ఒక్కదాంట్లో కూడా నీళ్లు రాకపోవడంతో వదిలేశాడు. ఇతడికి ఉన్న రెండెకరాల పొలం బొత్తిగా ఎండిపోయింది. ఇది ఒక్క కనకయ్య, సమ్మయ్య పరిస్థితితే కాదు.. గాగిరెడ్డిపల్లిలో ఏ రైతునూ చూసినా పంటను రక్షించుకునేందుకు బోర్లు తవ్వించడం.. నీళ్లు రాకపోతే వదిలేయడం నిత్యకృత్యంగా మారింది.

- పొట్ట దశలో ఎండుతున్న పొలాలు
- చిగురుమామిడి మండలంలో మెట్ట రైతుల అరిగోస
- గాగిరెడ్డిపల్లి, లంబాడిపల్లిలో అనేక ఎకరాల్లో ఎండతున్న పంటలు
- వరుస తడులు పెడుతున్నా చేతికందడం గగనమే..
- నీళ్లు లేక మాడిపోతున్న వరి
- అడుగంటిన భూగర్భ జలం
- 500 అడుగులు బోర్లేసినా జాడ లేని నీరు
- వేసినవి కూడుపుకొంటున్న రైతులు
- వృథా అయిన కష్టం.. పోయిన పెట్టుబడి

చిగురుమామిడి మండలంలోని ఒగులాపూర్, ఇందుర్తి, సీతారాంపూర్, పీచుపల్లి, రేకొండ, తదితర గ్రామాలకు శ్రీరాజరాజేశ్వర జలాశయం (మిడ్ మానేరు) పరిధిలోని తోటపల్లి రిజర్వాయర్ ఎడమ కాలువ ద్వారా సాగునీరు అందుతోంది. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే ఈ కాలువ పనులు పూర్తి చేయగా ఈ ప్రాంతమంతా సస్యశ్యామలంగా మారింది. అయితే, ఇదే మండలంలోని ఎడమ కాలువ ఎగువ ప్రాంతంలో పూర్తిగా భిన్నమైన పరిస్థితులు కనిపిస్తున్నాయి. గాగిరెడ్డిపల్లి, లంబాడిపల్లి, కొండాపూర్, గునుకులపల్లి, కొత్తపల్లి, ఉల్లంపల్లి, సుందరగిరి, తదితర గ్రామాల్లో సాగు నీటి సమస్య రైతులకు శాపంగా మారింది. ముఖ్యంగా గాగిరెడ్డిపల్లి, లంబాడిపల్లి గ్రామాల్లో సాగు నీటి కొరత తీవ్ర రూపం దాల్చింది. యాసంగి పంటలు రక్షించుకునేందుకు రైతులు పడరాని పాట్లు పడుతున్నారు.

- కరీంనగర్, మార్చి 29 (నమస్తే తెలంగాణ)/ చిగురుమామిడి

ఆశ లేకుంటా ఎండిపోయిందని చూపుతున్న గాగిరెడ్డిపల్లి రైతులు..

ఆశలు వదులుకున్న

నాకు ఐదెకరాలున్నది. యాసంగిల మొదట బాయిల నీళ్లు మంచిగనే ఉండె. ఆశ పడి ఐదెకరాలు నాటేసిన. పోయిన నెల సందే బాయి అడుగువట్టింది. ఊరిన నీళ్లు ఊరినట్టు పెట్టుకున్నా ఎండి పోయింది. ఇంకో బాయి నుంచి కిలో మీటరు పైపులు సాపుకొన్న. ఒక పక్క తడుపుతంటే ఇంకో పక్క ఎండి పోతంది. వారం కింది దాక కష్టపడ్డ. బాయి పురంగ ఎండిపోయింది. ఐదెకరాలు ఆశ లేకుంట పోయింది. 25 గజాల బాయి ఎండిపోయింది. ఏం చేసుడో అర్థంకాక ఐదెకరాల పొలం వదిలిపెట్టిన. పెట్టువడి మీద పడ్డది. చేసిన కట్టం పోయింది.

- నక్క సంపతి, లంబాడిపల్లి

ఎండిపోయిన తన పొలంలో పశువులను మేపుతున్న రైతు అశోక్

ఏ రైతును కదిలించినా క'న్నీటి' గోసనే..

గాగిరెడ్డిపల్లికి చెందిన దారవేని చంద్రయ్య, కనకవ్వ అనే రైతు దంపతుల పరిస్థితి దయనీయంగా మారింది. వీరికి 6.30 ఎకరాల భూమి ఉండగా నీటి పరిస్థితిని చూసి 4 ఎకరాల్లో నాటు వేశారు. మరి కొద్ది భూమిలో ఇతర పంటలు సాగు చేసి ఎకరానికిపైగా ఖాళీగానే ఉంచారు. వేసిన 4 ఎకరాలు ఎండి పోతున్నదని, బావిలో పూడిక తీయించారు. అయినా, నీళ్లు సరిపోక పోవడంతో 25 రోజుల కిందనే రూ.1.80 లక్షలు వెచ్చించి 500 అడుగులలోతు బోరు తవ్వించారు. చుక్క నీరు రాకపోవడంతో కన్నీటి పర్యంతమైన చంద్రయ్య దంపతులు వృథాగా ఉన్న బోరుపై మట్టి కప్పి పెట్టారు. ఇదే గ్రామానికి చెందిన చెన్నవేని అశోక్ అనే కౌలు రైతు పరిస్థితి మరీ దారుణం. తనకున్న ఎకరం భూమికితోడు 8 ఎకరాలు కౌలుకు తీసుకుని 4 ఎకరాల్లో వరి పంట వేస్తే ఇప్పటికే 2 ఎకరాలు ఎండిపోయింది. ఉన్న కొద్దిపాటి నీళ్లతో మిగిలిన 2 ఎకరాల పంటను రక్షించుకునేందుకు అశోక్ అష్ట కష్టాలు పడుతున్నాడు. మరో 20 గుంటలు అదిలి పోయింది. రెండున్నర ఎకరాల పంటను ఇప్పుడు పశువుల మేతకు వదిలేశాడు. ఇంకో నెల రోజులైనా పంటను కాపాడుకుంటే చేతికి వస్తుందని, బావిలో నీళ్లు లేక ఆ పరిస్థితి కనిపించడం లేదని అశోక్ వాపోయాడు. మంద ముత్తయ్య అనే మరో రైతు రెండెకరాల్లో సాగు చేసిన మక్క జొన్న పంట చేతికి రాకుండా పోయింది. పీచు దశ నుంచే తనకు నీటి కొరత ఏర్పడడంతో పక్క రైతు బావి నుంచి నీళ్లు పెట్టుకుంటున్నాడు. అయినా సరిపోక మక్క ఎండి పోయింది. కంకి పాలు పోసే దశలో ఎండి పోవడంతో ముత్తయ్య పంటపై ఆశలు వదులుకున్నాడు. గాగిరెడ్డిపల్లి, లంబాడిపల్లి గ్రామాల్లో ఏ రైతు పరిస్థితి చూసినా కన్నీటి గోసనే ఉంది. కొన్ని బావుల్లో నీళ్లు ఉంటే రైతులు పూటకొకలు సర్దుబాటు చేసుకుని పంటలను రక్షించుకునే ప్రయత్నాలు చేస్తున్నారు. కొందరు రైతులు బావుల్లో నీళ్లు కొనుక్కొని పొలాలు పారించుకుంటున్నారు. పగలు రాత్రి తేడా లేకుండా బావుల వద్దనే పడిగాపులు పడుతూ బావుల్లో నీళ్లు ఊరినవి ఊరినట్లు పొలాలకు పెట్టుకుని రక్షించుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఈ రెండు గ్రామాల్లోనే 300 ఎకరాలకుపైగా పంటలు ఎండిపోయినట్లు రైతులు చెబుతున్నారు.

చిగురుమామిడి మండలంలోని మెట్ట ప్రాంత రైతులు సాగు నీటి కోసం మళ్లీ అరిగోస పడుతున్నారు. గత పదేళ్లలో ఎన్నడూ లేని తీవ్రమైన సాగు నీటి కొరత కారణంగా పంటలు ఎండి పోతున్నాయి. భూగర్భ జలాలు పడి పోవడంతో బావులు, బోర్లు అడుగంటాయి. చేతికి వచ్చిన వరి, మక్క, కూరగాయ తోటలు మాడిపోతుండటంతో రైతులు దిక్కు తోచని స్థితిలో పడ్డారు. మడి మడికి అర్ష తడులు పెడుతూ, అహర్నిషలు శ్రమిస్తున్న వారి కష్టం ఫలించే పరిస్థితి కూడా కనిపించడం లేదు. నీటి కొరత తీరాలంటే గౌరవెల్లి ప్రాజెక్టు పూర్తి చేయాలని, డీ-4, దాని అనుబంధ కాలువలను పూర్తి స్థాయిలో తవ్వితేనే ఎవుసం చేసుకునే పరిస్థితి ఉంటుందని స్పష్టం చేస్తున్నారు. భూసేకరణ పూర్తయినా ప్రభుత్వం కాలువ నిర్మాణం చేపట్టడంలో తాత్సారం చేస్తున్నదని వాపోతున్నారు.

కాలువలు వస్తేనే కన్నీళ్లు ఆగేది..

గతంలో మిడ్‌మానేరు నుంచి తోటపల్లి చెరువుకు కనెక్టివిటీ ఇచ్చి దానిని రిజర్వాయర్‌గా మార్చారు. ఈ రిజర్వాయర్ ఎడమ కాలువ ద్వారా సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలంలోని పలు గ్రామాలతోపాటు హుస్నాబాద్ నియోజకవర్గంలోని చిగురుమామిడి, సైదాపూర్, మానకొండూర్ నియోజకవర్గంలోని తిమ్మాపూర్, మానకొండూర్‌లోని పలు గ్రామాల వరకు పిల్ల కాలువలు నిర్మించి గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే సాగు నీటిని అందించారు. గౌరవెల్లి ప్రాజెక్టు ద్వారా తవ్వాల్సిన డీ-4 ప్రధాన కాలువను గౌరవెల్లి నుంచి హుస్నాబాద్ మీదుగా మీర్జాపూర్, పోతారం (ఎస్) మీదుగా చిగురుమామిడి మండలం కొండాపూర్ వరకు మాత్రమే తవ్వారు. అలైన్‌మెంట్ ప్రకారం ఈ కాలువ కొండాపూర్ నుంచి సుందరగిరి గుట్ట సమీపం నుంచి బొమ్మనపల్లి, చిగురుమామిడి, లంబాడిపల్లి, గాగిరెడ్డిపల్లి మీదుగా ఇందుర్తి సమీపంలోని సంగోజీపేట చెరువు వరకు నిర్మించాల్సి ఉంది. అయితే, ఇటీవలే భూసేకరణ పనులు పూర్తికాగా, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఈ కాలువ నిర్మాణంపై దృష్టి సారించడం లేదని ఈ ప్రాంత రైతులు వాపోతున్నారు. డీ-4 ప్రధాన కాలువ, దాని ఉప కాలువలు పూర్తయితేనే తమ సాగు నీటి కష్టాలు తొలగుతాయని ఈ ప్రాంత రైతులు స్పష్టం చేస్తున్నారు. గత యాసంగి నుంచి తీవ్ర రూపం దాల్చిన సాగు నీటి సమస్యకు శాశ్వత పరిష్కారంగా డీ-4 కాలువను త్వరగా పూర్తి చేయాలని రైతులు కోరుతున్నారు.

జెల్లి కాలువలు తవ్వితెనే నీళ్లస్తయ్..

మా ఊరిదాకా గౌరవెల్లి ప్రాజెక్టు నీళ్లత్తయంటే చానా సంతోష పడ్డం. కేసీఆర్ వచ్చినంకనే గౌరవెల్లి పనులు నడిసినయ్. ఇప్పుడు ఆగిపోయినయ్. కొండాపురందాక పెద్దకాలువ అచ్చింది. ఆడికెళ్లి ముదిమాణిక్యం దాకా ఈ కాలువ తవ్వాలె. నీళ్లత్తే మా బతుకులు మారుతయని రైతులు భూములు సుతం ఇచ్చిండ్రు. రేవంత్‌రెడ్డి వచ్చి 15 నెలలైతంది. ఒక్క తట్టెడు మట్టి సుతం ముట్టకపాయె. జెల్దిన కాలువలు తవ్వితే మా ఊళ్లె నీళ్లకు ఎసోంటి బాధ ఉండది. ఇప్పటికైనా ప్రభుత్వం మా సమస్యను అర్థం చేసుకొని కాలువలు తవ్వియ్యాలె. లేదంటే వచ్చే ఏడు సుతం పంటలు ఇట్లనే ఎండుతయి.

- మంది తిరుపతి, గాగిరెడ్డిపల్లి

గాగిరెడ్డిపల్లిలో ఎండిన వరి

కళ్యాణమస్తు

..మీ జీవిత భాగస్వామి ఎంపికలో ఆత్మీయ బంధువు

శ్రీ సౌభాగ్య మ్యారేజ్ బ్యూరో

రెడ్డి వధూవరులకు ప్రత్యేకంగా చూడబడును మరియు అన్ని కులముల పెండ్లి సంబంధములకు సంప్రదించండి:
16 Year's Experience
Dr. Smt. Konala Bhagyalakshmi Reddy, Astrologer,
Ex:Telangana Marriage Bureau Association.
H.O: షాప్ నెం.48, HMDA కాంప్లెక్స్, తార్నాక, హైదరాబాద్
B.O: Opposite Sai Baba Temple, Dilsukhnagar,
Whatsapp: 9866044439

వధువు కావలెను

★రెడ్డి:27 Yrs, 5'9", B.Tech, MS USA, SWE, USA, 180K P/A, 60 Cr. ప్రాపర్టీ గల వరుడికి తగిన వధువు కావలెను. 9030315599

★రెడ్డి:28 Yrs, 6 Ft, MBA, Data Scientist, Hyd, 18 Lakhs P/A, Well Settled గల వరుడికి తగిన వధువు కావలెను. 9246960888

★క్షత్రియ రాజులు:28 Yrs, 5'10", B.Tech., SWE, Hyd, 20 Lakhs P/A గల వరుడికి తగిన వధువు కావలెను. 9701960229

★కాపు:26 Yrs, 5'10", B.Tech, SWE Hyderabad, 28 Lakhs P/A గల వరుడికి తగిన వధువు కావలెను. 9010051444

★గౌడ్స్:27 Yrs, 5'11", B.Tech., MS, UK, SWE, UK, Well Settled వరుడికి (UK, India) any Degree వధువు కావలెను. 9248064777

★SC హిందూ మాల:28 Yrs, 5'10", B.Tech., SWE, Hyd, 18 Lakhs P/A, Well Settled వరుడికి తగిన వధువు కావలెను. 7207930999

★SC హిందూ మాదిగ: 27 Yrs, 5'8', B.Tech., Central Govt., Emp., 12 Lakhs P/A గల వరుడికి తగిన వధువు కావలెను. 9030315599

★SC హిందూ మాదిగ: 28 Yrs, 5'11', B.Tech., Business, Hyd, 35 Lakhs P/A, Well Settled గల వరుడికి తగిన వధువు కావలెను. 7207930999

★CASTE NO BAR: 28 Yrs, 5'8" B.Tech., Business, 60 Lakhs P/A, 50 Cr. ప్రాపర్టీ గల వరునికి తగిన వధువు కావలెను. 9248064777

★CASTE NO BAR-2nd MATCH: 38 Yrs, 5'10", B.Tech., Govt. Emp, Hyd, 80,000/- P/M గల వరునికి తగిన వధువు కావలెను. 9030315599

వరుడు కావలెను

★రెడ్డి:24 Yrs, 5'5", B.Tech, MS, USA, SWE, USA, 140 P/A, Well Settled వధువుకి తగిన వరుడు కావలెను. 9030315599

★రెడ్డి:23 Yrs, 5'5", MBBS, MD, Gynocology, Hyd, 15 Cr. ప్రాపర్టీ గల వధువుకి తగిన వరుడు కావలెను. 9246960888

★కాపు: 25 Yrs, 5'4", B.Tech, SWE, Bangalore, 13 Lakhs P/A గల వధువుకు తగిన వరుడు కావలెను. 9701960229

★పద్మశాలి:26 Yrs, 5'6", M.Tech., SWE, Hyd, 60,000/- P/M గల వధువుకు తగిన వరుడు కావలెను. 9010051444

★గౌడ్:25 Yrs, 5'5", B.Tech., SWE, Hyd, 15 Lakhs P/A, 5 Cr. ప్రాపర్టీ గల వధువుకు వరుడు కావలెను. 9248064777

★SC హిందూ మాల: 26 Yrs, 5'4", B.Tech., SWE, Hyd, 14 Lakhs P/A గల వధువుకు తగిన వరుడు కావలెను. 7207930999

★SC హిందూ మాల:32 Yrs, 5'8", B.Tech., MS, UK, SWE, UK, Well Settled వధువుకు (USA/UK) వరుడు కావలెను. 9701960229

★SC హిందూ మాదిగ: 26 Yrs, 5'3", B.Tech., IIT, MBA (IIM), Product Manager, Hyd, 20 Lakhs P/A గల వధువుకు తగిన వరుడు కావలెను. 9030315599

★CASTE NO BAR:25 Yrs, 5'5", B.Tech, SWE, Hyd, 15 Lakhs P/A, 20 Cr. ప్రాపర్టీ గల వధువుకు తగిన వరుడు కావలెను. 9010051444

★రెడ్డి-2nd MATCH:35 Yrs, 5'4" B.Tech., MBA, SWE, Hyd, 30 Lakhs P/A గల వధువుకి వరుడు కావలెను. 9030315599

వధువు కావలెను

★రెడ్డి: లేట్ మ్యారేజ్, 42 Yrs, 5'6", Hyd, Pvt. Job, వెల్ సెటిల్డ్ ఫ్యామిలీ వరునికి తగిన వధువు కావలెను. ఫోన్: 9110710354.

4 లైన్ల ప్రకటనకు 500/- (+ GST అదనం)
ప్రతి అదనపు లైనుకు 125/-
9848077857

ఎమ్మెల్సీగా ఆరేండ్ల పదవీకాలం పూర్తిచేసుకున్న సందర్భంగా శేరి సుభాష్‌రెడ్డి శనివారం బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను ఎర్రవెల్లిలోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందజేసి ఆశీర్వాదం తీసుకున్నారు.

ప్రజల జీవితాల్లో సుఖసంతోషాలు వెల్లివిరియాలి

రాష్ట్ర ప్రజలకు కేసీఆర్ ఉగాది శుభాకాంక్షలు

హైదరాబాద్, మార్చి 29 (నమస్తే తెలంగాణ): ప్రజల సాంస్కృతిక జీవనంలో ఆది పండుగైన ఉగాదికి ప్రత్యేక స్థానం ఉన్నదని తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పేర్కొన్నారు. రాష్ట్ర ప్రజలకు శనివారం ఆయన నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. రైతన్నలు వ్యవసాయ పనులను ఈ పర్వదినాన ప్రారంభిస్తారని, వ్యవసాయనామ సంవత్సరంగా ఉగాది నిలుస్తుందని తెలిపారు. ప్రకృతితో మమేకమై, సాగు, ఉత్పత్తి సంబంధాల్లో పరస్పర సహకారం ప్రేమాభిమానాలతో పాలుపంచుకొనే సబ్బండ వర్గాలకు ఉగాది గొప్ప పర్వదినం అని అభివర్ణించారు. ఈ పండుగ వేళ చెట్లు పచ్చగా చిగురిస్తూ ప్రకృతి నూతనోత్సాహాన్ని సంతరించుకొనే ప్రకృతిమాత ప్రజల జీవితాల్లో అదే నూతనోత్సాహాన్ని నింపాలని అభిలషించారు. ఉగాది పచ్చడి మాదిరిగా జీవితంలో షడ్రుచులను ఆస్వాదిస్తూ ప్రతి సందర్భాన్ని ఎదుర్కోవడం ద్వారానే మంచి, చెడులు అర్థమై మానవ జీవితానికి పరిపూర్ణత చేకూరుతుందని అన్నారు. ఈ నూతన సంవత్సరంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతన్నలు, సబ్బండ జనుల సంక్షేమం దిశగా కార్యాచరణ చేపట్టి ప్రజల జీవితాల్లో మరింత గుణాత్మక మార్పును తీసుకురావాలని ఆకాంక్షించారు. సాగు, తాగునీరు పుష్కలంగా లభించాలని, పాడి పంటలు సమృద్ధిగా పండి ప్రజల జీవితాల్లో సుఖసంతోషాలు వెల్లివిరిసేలా దీవించాలని ప్రకృతిమాతను కేసీఆర్ ప్రార్థించారు.

మన రాష్ట్ర అధికారికి అరుదైన గౌరవం

మహారాష్ట్రలో పాఠ్యాంశంగా 'ఆనందం' కథల సంపుటి

హైదరాబాద్, మార్చి 29(నమస్తే తెలంగాణ) : ప్రభుత్వ రిజిస్ట్రేషన్ డిపార్టుమెంటులో అధికారిగా పనిచేస్తున్న డాక్టర్ దాసరి వెంకట రమణ రచించిన 'ఆనందం' అనే కథల సంపుటికి మహారాష్ట్రలో పాఠ్యాంశంగా చోటు దక్కింది. ఈ పుస్తకాన్ని సోలాపూర్ యూనివర్సిటీలో బీఏ డిగ్రీ ఫస్టియర్ విద్యార్థులకు పాఠ్యాంశంగా తీసుకున్నారు. ఈరచనకు 2014లో కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు లభించింది. దీనిని షోలాపూర్‌కు చెందిన బుధారం రేణుక 'ఆనంద' పేరున మరాఠీలోకి అనువాదం చేశారు. అందులోని 'ఆనంద' అనే మొదటి కథను సోలాపూర్ యూనివర్సిటీలో బీఏ డిగ్రీ ఫస్టియర్‌లో పాఠ్యాంశంగా తీసుకున్నారు.